క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వినుకొండ మండలం బ్రహ్మయ్య పాకాలు గ్రామం నుంచి 20 కుటుంబాలు, పట్టణంలోని 13వ వార్డులో 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా చేస్తున్న అభివృద్ధిని చూసి, నియోజక వర్గంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరామని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులుగా చూస్తామని, రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాని హామీ ఇచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారికి రూ.లక్ష విరాళం



నరసరావుపేట ఈస్ట్: ఇస్సప్పాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు పట్టణానికి చెందిన జవ్వాజి హనుమత్ సత్యనారాయణ విజయలక్ష్మీ, వెంకటరమేష్ ఆదిలక్ష్మీ దంపతులు రూ.1,00,116లు విరాళంగా అందించారు. ఆదివారం ఆలయానికి వచ్చిన దాతలు ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఈఓ సుధాకరరెడ్డి మాట్లాడుతూ, ఆలయ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కోరారు. విరాళం అందించే దాతలకు ఆదాయపు పన్ను సెక్షన్ 80జి క్రింద మినహాయింపు ఉంటుందని తెలిపారు.

కిడ్నీకేర్ హాస్పిటల్‌లో 250 మందికి వైద్యపరీక్షలు



నరసరావుపేట: ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కిడ్నీ కేర్ హాస్పిటల్‌లో డాక్టర్ షేక్ జహీర్ అబ్బాస్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. రూ.4500లు విలువైన రక్త పరీక్షలను రూ.550ల తగ్గింపు ధరకే అందించారు. రోగులకు రేడియాలజిస్ట్ డాక్టర్ షాహీన్ సయ్యద్ నిర్వహించిన అల్ట్రాసౌండ్ కేయూబీ పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో కిడ్నీకేర్ వ్యవస్థాపకుడు షేక్ మస్తాన్, షబీర్ సయ్యద్, రామ్‌దేవ్ గుప్తా హాజరయ్యారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నరసరావుపేట టౌన్: ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ రోడ్డు బైపాస్ సరస్వతీ ఆలయం ఎదురుగా రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొంది. సంఘటనలో తీవ్ర గాయాలైన క్షతగాత్రుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రూరల్ ఎస్ఐ బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సును స్టేషన్‌కు తరలించారు. మృతుడి ఆనవాళ్లు తెలిసిన వారు రూరల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

శావల్యాపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కొర్రపాటి కవితా చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ఇళ్ల పట్టాలు పంపిణీ

వినుకొండ (నూజెండ్ల): పట్టణంలోని కారంపూడి రోడ్డులో గల బొల్లా బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్టర్ దస్తావేజులు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి తెలిపారు.

సావిత్రీ బాయిపూలే వర్ధంతి

చిలకలూరిపేటటౌన్: విద్యతోనే స్త్రీ అన్ని రంగాల్లో రాణిస్తుందని గ్రహించి ఆలనాడే బాలికా విద్యను ప్రోత్సహించిన మహోన్నత సంఘ సేవకురాలు జ్యోతిరావుపూలే అని పలువురు ప్రజాసంఘాల నాయకులు చెప్పారు. మిత్రా సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని గడియార స్థంబం సెంటర్‌లో సావిత్రీబాయిపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



స్కూటీపై సిద్ధం సభకు వెళుతున్న దివ్యాంగుడికి అభినందనలు తెలుపుతున్న మల్లెల రాజేష్‌నాయుడు



వివరాలు నమోదు చేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి



శ్రీనివాసనగర్ నుంచి మేదరమెట్ల సభకు...

దారులన్నీ మేదరమెట్లకే...

- జెండాలు చేబూని సిద్ధం సభకు తరలిన వైఎస్సార్ సీపీ సైన్యం
- అంతటా మార్మోగిన జగన్నామస్మరణ
- స్వయంగా వాహనాలకు జెండా ఊపిన ఎమ్మెల్యేలు, నాయకులు

జగనన్న ప్రసంగాన్ని వినేందుకు మూడు నియోజక వర్గాల నుంచి భారీగా అభిమానులు, కార్యకర్తలు ఆదివారం మేదరమెట్లకు తరలివెళ్లారు. ఉదయం నుంచి ప్రత్యేక వాహనాల్లో వైఎస్సార్‌సీపీ సైన్యం భారీ సంఖ్యలో కదలి వెళ్లడం కనిపించింది. పార్టీ పెద్దలు వారి వాహనాలకు జెండా ఊపి మరీ సాగనంపారు. మరీ ముఖ్యంగా జగనన్న ప్రసంగాన్ని వినేందుకు యువత పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై పార్టీ జెండాలు కట్టుకుని తరలి వెళ్లడం కనిపించింది. జాతీయరహదారిపై పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ జెండాలు రెపరెపలాడుతూ కనిపించాయి. జై జగన్ అంటూ అభిమానులు నినాదాలు చేసుకుంటూ సైన్యం ముందుకు సాగారు.



బొల్లాపల్లి మండలం నుంచి ద్విచక్రవాహనంపై సిద్ధం సభకు....



34వ వార్డు బీసీ కాలనీ నుంచి..



ఇస్లాంపేట ఎనిమిదవ వార్డు నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ సైన్యం



శావల్యాపురం నుంచి తరలి వెళ్లిన అభిమానులు



ఈపూరు నుంచి బయలుదేరిన నాయకులు



ఊడిజర్ల నుంచి బయలుదేరేందుకు సిద్ధమైన కార్యకర్తలు, నాయకులు



నూజెండ్ల మండలం నుంచి సిద్ధం సభకు వెళ్తున్న కార్యకర్తలు

చిలకలూరిపేట: జైజగన్ నామస్మరణతో దిక్కులు పిక్కటిల్లాయి. వీధులు, గ్రామాలలో వైఎస్సార్ సీపీ పతాకాలు రెపరెపలాడాయి. ఎటు చూసినా సిద్ధం సభకు తరలివెళ్లే ప్రజానీకంతో వీధులు కోలాహలం సంతరించుకున్నాయి. చిలకలూరిపేట నియోజక వర్గం నుంచి బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద నిర్వహిస్తున్న సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు ఆదివారం తరలివెళ్లాయి. పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి ఏర్పాటు చేసిన వందలాది బస్సులు, కార్లలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. దీనికి తోడు అదనంగా ఆటోలు, మోటార్‌బైక్‌లపై సైతం భారీ సంఖ్యలో సభకు వెళ్లారు. మండలంలోని బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సమీపంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త జెండా ఊపి సభకు తరలివెళుతున్న బస్సులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు, 25 లోక్‌సభ స్థానాలలో విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్న మేదరమెట్ల సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే భీమిలి, దెందులూరు, రాప్తాడులలో ఒకదానికి మించి మరో సభ విజయవంతమయ్యేలా నిర్వహించారని వెల్లడించారు. రాప్తాడు సభ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అతి పెద్ద సభగా నిలిచిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషించారని, అంతకు మించి మేదరమెట్ల సభ విజయవంతం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా విజయభాస్కరరెడ్డి, పార్టీ వివిధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



వినుకొండ నుంచి తరలివెళ్తున్న బస్సులు

ఈపూరు నుంచి....

ఈపూరు: మేదరమెట్ల వద్ద జరిగిన సిద్ధం సభకు మండలం నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలివెళ్లారు. సుమారు 20 బస్సులు, 40 కార్లల్లో దాదాపు 5 వేల మంది కార్యకర్తలు జెండాలు చేతబూని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యే సిద్ధం సభకు తరలివెళ్లారు. రోడ్డంతా పార్టీ జెండాలతో రెపరెపలాడింది. జై జగన్, జై బొల్లా అంటూ నినాదాలతో గ్రామాలు మార్మోగాయి.

శావల్యాపురం నుంచి....

శావల్యాపురం: అద్దంకి-మేదరమెట్ల సమీపంలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన సిద్ధం సభకు మండలంలోని 15 గ్రామ పంచాయతీల నుంచి 60 బస్సులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఏర్పాటు చేసుకున్న వాహనాలు ద్వారా 4 వేల మంది ఆదివారం తరలివెళ్లారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిద్ధం సభలో వైఎస్సార్ సీపీ అభిమానులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అందరు ఉల్లాసంగా ఉత్సాహంగా తరలివెళ్లారు.

వినుకొండ నుంచి...

వినుకొండ (నూజెండ్ల): బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద ఆదివారం నిర్వహించిన సిద్ధం మహాసభకు వినుకొండ నియోజకవర్గం నుంచి వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వినుకొండ, నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం మండలాలతో పాటు వినుకొండ టౌన్ నుంచి 340 బస్సులు, 265 జీపులు, కార్లు ఇతర వాహనాల్లో 25 వేల మందికి పైగా ముఖ్యమంత్రి సిద్ధం సభకు హాజరయ్యారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వయంగా ఐదు మండలాల్లో తిరిగి ర్యాలీలను ప్రారంభించి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఉదయం నుంచే గ్రామాల నుంచి అభిమానులు, కార్యకర్తలు వారికి కేటాయించిన వాహనాల్లో తరలివెళ్లారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి సిద్ధం మహాసభకు బయలుదేరి వెళ్లారు. మహాసభకు వేలాదికి అభిమానులు, కార్యకర్తలు రావడంతో ఎన్నికల వాతావరణం నెలకొంది.

నరసరావుపేట నుంచి తరలిన శ్రేణులు

నరసరావుపేట: రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ చేసేందుకు మేము సిద్ధం అంటూ నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు, మహిళలు, అభిమానులు నినదించారు. ఆదివారం బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి 15 వేల మంది ప్రజాప్రతినిధులు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. సుమారు 350 బస్సులు, 120 కార్లు, ఆటోలతో పార్టీ జెండాలు, బ్యానర్లు చేబూని తలకు టోపీలు ధరించి సందడిగా తరలి వెళ్లారు. వెళ్లేముందు బాణాసంచాలు కాల్చారు. బస్సుల్లో సైతం సీఎం జగన్ ఫొటో, పార్టీ గుర్తు ఫ్యాన్‌లను చూపిస్తూ కొనసాగారు. సభకు వెళుతున్న వారికి గేటు పాస్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పార్టీ శ్రేణులకు అందజేశారు.

ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన ప్రజలు



వినుకొండ (నూజెండ్ల): బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద జరిగిన సిద్ధం మహాసభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు తిలకించిన విధంగా పట్టణంలోని పలు టీస్టాల్స్‌లో ఏర్పాటు చేసిన టీవీల వద్ద ప్రజలు కూర్చొని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు. మీటింగ్ అయిపోయేంత వరకు ఆసక్తిగా తిలకించి సిద్ధం సభ విజయవంతమైందని వారంతా కొనియాడారు. సభకు వెళ్లలేనివారు ఇళ్లల్లో టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

యడ్లపాడు నుంచి...

యడ్లపాడు: జై జగన్..జయహో వైఎస్సార్ సీపీ..వర్ధిల్లాలి సిద్ధం సభ అంటూ పార్టీ కార్యకర్తల నినాదాలు మిన్నంటాయి. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో జరిగే వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిద్ధం మహాసభకు విజయవంతం చేసేందుకు యడ్లపాడు మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా ఆదివారం తరలివెళ్లారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలంటూ ముందుగానే పిలుపునిచ్చారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాలను పట్టుకుని, వాహనాలకు ఫ్లెక్సీలు కట్టుకుని, టోపీలు, టీషర్టులు ధరించి గ్రామ కూడళ్లలో బాణాసంచా కాలుస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో సందడి చేశారు. దీంతో ఆదివారం మండలం నుంచి 60 బస్సులు, ఆటోలు, బైక్‌లపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా బయలుదేరారు. పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్ యడ్లపాడులో జెండా ఊపగా అన్ని గ్రామాల నుంచి వాహనాలు తరలివెళ్లాయి. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, మాదం శ్రీను, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, ఎంపీపీ పి ఝాన్సీదయాసాగర్, ఎంపీటీసీ కీర్తి అరుణ్‌కుమార్, నాయకులు నాగమల్లేశ్వరరావు, పల్లపు రవి, కల్లూరి రామకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నాదెండ్ల నుంచి..

నాదెండ్ల: జయహో జగన్ జయహో అంటూ కార్యకర్తల నినాదాల హోరెత్తింది. బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలో జరుగుతున్న సిద్ధం సభకు మండలం నుంచి భారీగా కార్యకర్తలు తరలివెళ్లారు. సుమారు 50లకు పైగా బస్సులు, మరో 150 ఆటోలు, ద్విచక్ర వాహనాలతో తరలివెళ్లారు. జండాలు, ఫ్లెక్సీలు వాహనాలకు పెట్టుకుని, కార్యకర్తలు టీషర్టులు, కండువాలు ధరించి వెళ్లారు. మేజర్ పంచాయతీ గణపవరం గ్రామంలో మున్సిపల్ వైఎస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె సుందరరావు, మాజీ సొసైటీ చైర్మన్ రత్తయ్య, కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, పిల్లి సాగర్‌బాబు, నాయకులు కాట్రు రమేష్, కాటా వెంకటేశ్వర్లు, గాలి బుచ్చియ్య, ఆంజనేయులు, కోటేశ్వరరావు, తాళ్లూరి ప్రభుదాసు, ఐతా శ్రీనివాసరావు, బొప్పూడి రామారావు, గాలి హనుమంతరావు, మలిశెట్టి సుబ్బారావు, బొంతా బాబు నారయ్య ఉన్నారు. నాదెండ్ల గారంలో జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు ఆధ్వర్యంలో జండా ఊపి ప్రారంభించగా కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తూబాడులో ఎంపీపీ తలతోటి రాణి, పార్టీ అధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి తదితరులు సిద్ధం సభకు తరలివెళ్లారు.



వినుకొండనుంచి బస్సులో వెళ్తున్న కార్యకర్తలు



పాతూరు 27వ వార్డు నుంచి ..



శ్రీనివాసనగర్ వైఎస్సార్‌సీపీ నాయకులు...



పెద్దచెరువు 25వ వార్డు నుంచి..



బస్సులో సిద్ధం సభకు సింబాలిక్‌గా చూపిస్తున్న ఉప్పరపాలెం గ్రామస్తులు



ప్రకాష్‌నగర్ నుంచి సిద్ధం సభకు..

మేము సైతం..

బొల్లాపల్లి: సిద్ధం సభకు మండలంలోని గ్రామాల నుంచి భారీగా తరలి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు. బాపట్ల జిల్లా అద్దంకి వద్ద హైవే పై నిర్వహిస్తున్న సిద్ధం సభకు మండలంలోని గ్రామాల నుంచి 80 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. మండలం నుంచి వెళ్లిన జెడ్పీటీసీ రామావతు కృష్ణానాయక్ వాహనం నాగులవరం వద్ద అద్దంకి హైవే పై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును కలిశారు. నియోజకవర్గం నుంచి సిద్ధం సభకు వెళ్తున్న వాహనాలను ఎమ్మెల్యే ఆహ్వానించి స్వాగతం పలికారు. మండలం నుంచి ద్విచక్ర వాహనాలపై మేము సైతం అంటూ యువత సిద్ధం సభకు తరలివెళ్లారు.





పెద్దచెరువు 26వ వార్డు నుంచి..



యడ్లపాడులో జెండా ఊపి ప్రారంభిస్తున్న నేతలు



ఆరో వార్డు బాబాపేట నుంచి..



నాదెండ్ల నుంచి బయలుదేరిన శ్రేణులు



గణపవరం నుంచి తరలివెళ్తున్న నాయకులు

గొప్పవ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

ఈపూరు: భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కలిగి ఉండాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని శనివారం రాత్రి ఎమ్మెల్యే బొల్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ విష్కరణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రతి ఒక్కరికీ సమన్యాయం ఉండాలని భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనం దగ్ధం

సిగరెట్ పీక పడవేయటంతో ప్రమాదం
రూరల్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న సంఘటన



నరసరావుపేట టౌన్: ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకొని పోలీస్ స్టేషన్ ఆవరణలో సీజ్ చేసిన వాహనం దగ్ధమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. రోడ్డు ప్రమాదం కేసులో సీజ్ చేసిన మినీ ఆటోను భద్రత నిమిత్తం నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. మూత్ర విసర్జనకు ఆటువైపుకు వెళ్లిన గుర్తుతెలియని వ్యక్తి కాల్చిన సిగరెట్ పీకను అక్కడ పడవేశాడు. ఆటో పక్కనే ఉన్న పిచ్చికంప తగలబడి మంటలు మినీవ్యానులోకి వ్యాపించాయి. దీంతో మినీవ్యాను పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.